# Department Activities for the Month of April, 2022



## భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

**–ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పెరికే ప్రసాద్,మండల అధ్యక్షులు నాగెళ్ళ సురేష్**

**–ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్131 వ జయంతి వేడుకలు**

**–ఐటిడిఎ,ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిఐటియు,గ్రామ సచివాలయం,ఆటో యూనియన్,ఆధ్వర్యంలో వేరువేరుగా అంబేద్కర్ జయంతి**

**శ్రీశైలం,ఏప్రిల్ 14(జనవాదం):**

భారత రాజ్యాంగ నిర్మాత,దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి తరాలకు స్ఫూర్తి ప్రదాత అని శ్రీశైల మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పెరికే ప్రసాద్ అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో అంబేద్కర్ 131 వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.చాపల మార్కెట్ నుంచి ర్యాలీగా ఎమ్మార్పీఎస్ భవనం చేరుకొని అక్కడ అంబేద్కర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్,ప్రేమ్ కుమార్, రూపర్ట్,డేవిడ్,యేసు, రాజు,విజయ్,కిరణ్ కుమార్,ఉదర వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

శ్రీశైల మండల ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టుముక్కల ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి బుడ్డా శ్రీకాంత్ రెడ్డి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీశైలం నుంచి ర్యాలీగా సుండిపెంట చేరుకొని పురవీధుల్లో ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అలాగే ఇరిగేషన్ ఎస్సి వెంకట రమణయ్య కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో పాటు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే రింగ్ పార్క్ సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు నాయకులు నివాళులర్పించారు.

**సిఐటియు మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు ఆధ్వర్యంలో**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని సిఐటియు శ్రీశైల మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఆసంఘ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు పుష్ప రాజు,వెంకటేష్, మనీ,బాలరాజు,శేఖర్,మౌలాలి, మనోహర్,భీమలింగడు,గంగులు, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మల్లి ఆధ్వర్యంలో**

దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను స్థానిక ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆటో మల్లి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.రింగ్ పార్క్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి మల్లి,మిత్ర బృందం పూల మాలలతో నివాళులర్పించారు. మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా మల్లి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని దేశానికే గొప్ప సంఘ సంస్కర్త అని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ ఐటిడిఎ,డిగ్రీ కళాశాల,గ్రామ**

**సచివాలయంలో అంబేద్కర్ జయంతి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శ్రీశైలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రవీంద్ర రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ హుస్సేన్ భాషా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ సమీపంలోని గ్రామ సచివాలయంలో సచివాలయం ఉద్యోగాలు, వాలంటరీలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




On the Occasion Dr B. R Ambedkar's Birth anniversary celebrated by the Department of Political Science. The Department in charge and Dr P Hussain Basha, Principal the key speaker were presented and delivered the lecture on Dr B. R Ambedkar's life and achievements and also explained about the Indian Constitution preparation etc. All the departmental in charges were presented in the event.

The Department of English has conducted a program in connection with the International Language Day. A Quiz on English language was conducted. winner was being received the prize.




A Meeting with the Students was organized by the department of Economics on 22.3.2022 in connection with Environmental Education



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**శ్రీశైలం ప్రాజెక్ట్,మార్చి 23(జనవాదం):**

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి భగత్ సింగ్ 91 వ వర్ధంతిని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ భాష అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దోపిడీ,పీడన లేని సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ లని వారి సేవలను కొనియాడారు. చరిత్ర అధ్యాపకులు బాలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి త్యాగాలు చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయమని,విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండి అంకితభావంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నూరు సాహెబ్,పద్మ,నిర్మల, రాజన్న,మహేశ్వర్ రెడ్డి, మోహన్ మురళి,కళ్యాణి, రమణ,అధ్యాపకేతర బృందం, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.






Students Participate in the Yoga session every day evening under the supervision of Sri. G. Chandrasekhar, Physical Director

Warming up





Vrikshasana



Trikonasana





Ustrasana



Bhujangasana



Pranayam



